@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన ఈ వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
ఆదివారం 18 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# సమర్థంగా తిప్పికొట్టాలి

- కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయండి
- స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- సోషల్ రీ-ఇంజినీరింగ్ ద్వారా అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించాం
- క్షేత్రస్థాయిలో కూటమి నేతలు మిత్రధర్మం పాటిస్తూ కలుపుకొని వెళ్లాలి
- స్థానిక ఎన్నికల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోంది
- గొడ్డలి పార్టీ చర్యలు, కుట్రలను నిశితంగా గమనిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 ఎన్నికల ఫలితాలను మించి ఓట్ల శాతం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలో క్షేత్రస్థాయిలో పర్యటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అమరావతి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా జనాభా ప్రాతిపదికన అన్ని సామాజిక వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజాభిప్రాయం, పార్టీ కేడర్ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని - మిగతా3లో




## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి



## డబుల్ ఇంజన్‌తోనే దేశాభివృద్ధి

- మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి
- అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు
- మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్
- ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం... చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ
- మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్రచర్యలు



- స్థానిక ఎన్నికల నామినేషన్ల తొలిరోజు చోటుచేసుకున్న పలు హింసాత్మక ఘటనల్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం
- రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్‌చంద్ర పునేఠా
- నామినేషన్ల రోజు జరిగిన ఘటనలపై రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయని వెల్లడించారు.
- రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాజకీయపార్టీల నేతలు ఫిర్యాదు
- 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు చేయకూడదు

**అమరావతి**

స్థానిక ఎన్నికల నామినేషన్ల తొలిరోజు చోటు చేసుకున్న పలు హింసాత్మక ఘటనల్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్‌చంద్ర పునేఠా తెలిపారు. నామినేషన్ల రోజు జరిగిన పలు ఘటనలపై రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశాయని వెల్లడించారు. మీడియా సమావేశంలో మాట్లాడిన రాజుజ అనిల్‌చంద్ర పునేఠా, సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని - మిగతా3లో



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

## నామినేషన్ల వేడి.. రెండో రోజూ భగ్గుమన్న ఘర్షణలు

- గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు
- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పలు జిల్లాల్లో రెండో రోజూ టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- వివిధ ప్రాంతాల్లో ఘటనల దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు.
- టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- రాయచోటిలో మరోసారి ఉద్రిక్తత




**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పలు జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. నామినేషన్ కేంద్రాల వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. 2021లో దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేసుకున్న తరహాలోనే ఇప్పుడూ వైఎస్సార్సీపీ అనుసరిస్తున్న విధానాలు ఘర్షణలకు దారితీస్తున్నాయి. పుంగనూరు, తిరుపతి, ధర్మవరం, రాయచోటిలో నామినేషన్ల తొలిరోజు జరిగిన ఘటనలు వైఎస్సార్సీపీ దౌర్జన్యకాండకు అద్దం పడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజే వైఎస్సార్సీపీ అరాచకపర్వం మొదలైంది. 2021 ఎన్నికల తరహాలోనే అలజడులు సృష్టించి నామినేషన్లు వేసేందుకు వచ్చేవారిని భయపెట్టి అడ్డుకోవాలనే పంథానే అమలు చేయాలని ఆ పార్టీ నిర్ణయించుకున్నట్లు తొలిరోజే తేలిపోయింది. నేడు రెండో రోజూ పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నేడు మరోసారి ఉద్రిక్తత నెలకొంది. మదనపల్లి రోడ్డులోని ఓ లాడ్జిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, కర్ణాటక నుంచి వచ్చినవారు, బౌన్సర్లు మకాం వేసినట్లు సమాచారం అందడంతో - మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

# న్యాయం కోసం నిలబడండి

న్యాయవిద్య పూర్తి చేసుకుని వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ అన్నారు. న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలని, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. వృత్తిలో నిజాయతీగా ఉంటూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం కర్ణాటక బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ 34వ స్నాతకోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. న్యాయవిద్య అంటే చట్టాలను చదివి తెలుసుకోవడం మాత్రమే కాదని చెప్పారు. విభిన్న అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, సమాజానికి సేవ చేయడం కూడా అందులో భాగమని వివరించారు. న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూనే, వారి నుంచి ఎన్నో ఆశిస్తున్నానని సూర్యకాంత్ అన్నారు. చట్టాలపై అవగాహన ఉండటంతో పాటు, న్యాయం కోసం నిలబడే ధైర్యం కూడా న్యాయవాదులకు ఉండాలని చెప్పారు. తమ సమస్యలను చెప్పుకోలేని వారి మాటలను కూడా ఓపికగా వినాలని సూచించారు. న్యాయవృత్తి అంత సులభమైనది కాదని సీజేఐ అన్నారు. చట్టాలు, గత తీర్పులపై పట్టు సాధించడంతో పాటు, సరైన విషయాల కోసం ధైర్యంగా పోరాడాలని చెప్పారు. ఇతరుల బాధలను అర్థం చేసుకునే గుణం కూడా ఉండాలని సూచించారు. వృత్తిలో సౌలభ్యం కోసం తమ సూత్రాలను పక్కన పెట్టకూడదని, సులభమైన మార్గాల కోసం తప్పు నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న విద్యాసంస్థలో నేర్చుకున్న విలువలను జీవితాంతం గుర్తుంచుకోవాలని చెప్పారు. న్యాయవాద వృత్తి ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చని సూర్యకాంత్ తెలిపారు. అన్యాయానికి గురైన వారికి న్యాయం చేయడం, వ్యక్తుల



స్వేచ్ఛను కాపాడటం, రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారా ఎంతో సంతృప్తి పొందవచ్చని అన్నారు. విద్యార్థులు న్యాయవాదులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికే పరిమితం కాకూడదని సీజేఐ సూచించారు. దేశానికి, సమాజానికి కూడా తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవిద్య పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులు కేవలం చట్టపరమైన విషయాల్లోనే కాకుండా, ప్రజల్లో ఆశలు నింపే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. "న్యాయవాద వృత్తి పిరికివారి కోసం కాదు. చట్టాలు, న్యాయస్థానలు గతంలో ఇచ్చిన తీర్పులపై పట్టు ఉండడం మాత్రమే సరిపోదు. న్యాయమైన దానిని సమర్థించే ధైర్యం, నిజాయితీ ఉండాలి. న్యాయవాదులకు మేధస్సు ఉంటే సరిపోదు. నిష్పాక్షికత కూడా అవసరం. ఇతరుల వాదనలు వినాలి. ఎదుటి వ్యక్తి గౌరవాన్ని కించపరచకుండానే వారితో విభేదించగలగాలి. నైతిక బాధ్యత కలిగి ఉండాలి. అంతేకాదు ఎంతటి ఒత్తిడినైనా తట్టుకొని స్థిరంగా నిలబడగలగాలి. వృత్తి జీవితంలో ఎక్కడా రాజీపడకూడదు. విలువలకు కట్టుబడి ఉండాలి. నిజాయితీగా ఉంటేనే ఈ వృత్తిలో కీర్తి సుస్థిరంగా ఉంటుంది. రాజీపడాలనే ఆలోచనలు, ప్రలోభాలు, స్వప్రయోజనాలను విడిచిపెట్టాలి. ఒకవేళ అలాంటి సందర్భాలు ఎదురైతే లా కాలేజీల్లో నేర్పిన జ్ఞానాన్నే మీ దిక్సూచిగా చేసుకొని, మీరు ఇక్కడ నేర్చుకున్న విలువలకు కట్టుబడి ఉంటాలి. మీరు ఈ విద్యాలయం నుంచి బయటకు వెళ్తున్నప్పుడు, కేవలం ఒక వృత్తిలోకి వెళ్లడం లేదు. స్వయంప్రతిపత్తికి సంరక్షకులుగా, ప్రజల సేవకులుగా వెళుతున్నారు. చట్టం మీ సహనాన్ని, నైతికతను పరీక్షిస్తుంది. కానీ తప్పులను సరిదిద్దడం, స్వేచ్ఛను పరిరక్షించడం, రాజ్యాంగాన్ని నిలబెట్టడం మొదలైనవి మీకు సంతృప్తిని అందిస్తాయి."

**ఆ విద్యార్థినికి నివాళులు**

ఈ స్నాతకోత్సవంలో దివంగత ఊర్వశి కృష్ణత్రాకు సీజేఐ సూర్యకాంత్ నివాళులు అర్పించారు. ఆమె తన ఎల్ఎల్బీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పొందడానికి ముందే మరణించారు. "ఆమె ఈ రోజు ఇక్కడ ఉండి ఉంటే, ఈ డిగ్రీని అందుకుంటూ, తను సాధించిన డిగ్రీ గురించి తన సహచరులతో పంచుకునేది" అంటూ ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సీజేఐ తన సంతాపం తెలియజేశారు. గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాత్రను ఈ సందర్భంగా సీజేఐ గుర్తుచేశారు. విద్యార్థుల విజయాలు వారి కుటుంబాల త్యాగాలు, మద్దతు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "మీరు ఈ ప్రపంచంలోకి అడుగుపెడు తున్నప్పుడు, దేశం మిమ్మల్ని కేవలం న్యాయవాదులుగానే కాకుండా, ఆశాకిరణాలుగా చూస్తుంది. అందువల్ల మీ వృత్తి జీవితంగా ఉజ్వలంగా, మీ ప్రయత్నాలు ప్రభావవంతంగా, మీ సేవలు శాశ్వతంగా నిలవాలని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# నిలకడగా అడ్వాణీ ఆరోగ్యం

# హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి

ఛాతీ ఇన్ఫెక్షన్తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్?కే అడ్వాణీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అడ్వాణీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది.

98 ఏళ్ల వయసున్న అడ్వాణీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్వాణీ నివాసానికి వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మోదీతో అప్యాయంగా మాట్లాడిన అడ్వాణీ కొద్ది రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అయితే, అడ్వాణీ హెల్త్? కండీషన్? గురించి తెలుసుకున్న పలువురు రాజీకీయ నేతలు, ఆయన అభిమానులు అడ్వాణీ త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

**బీజేపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరు**

ఎల్కే అడ్వాణీ పూర్తి పేరు లాల్కృష్ణ అడ్వాణీ. దేశ



రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.

1927 నవంబర్ 8న ఉమ్మడి భారతదేశంలోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్?లో ఉంది) నగరంలో జన్మించిన అడ్వాణీ, చిన్న వయసులోనే దేశ విభజన తర్వాత భారతదేశానికి వలస వచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూూ) ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి నిబద్ధత గల నాయకుడిగా ఎదిగారు. దేశవ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయడంలో అడ్వాణీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన దేశవ్యాప్త రామ రథయాత్ర భారత రాజకీయాల్లోనే ఒక చరిత్రాత్మక మలుపుగా నిలిచింది. అంతేకాదు, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించడంలో సహాయపడింది. అలా బీజేపీ చరిత్రలోనే అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరిగా నిలిచారు.

**ఉపప్రధానిగా భాధ్యతలు చేపట్టి**

అలాగే, పరిపాలనా రంగంలోనూ అడ్వాణీ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. 2002 నుంచి 2004 వరకు అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో భారతదేశ ఉప ప్రధానమంత్రిగా అడ్వాణీ సేవలు అందించారు. తన రాజకీయ జీవితంలో ఆయన కేంద్ర హోం వ్యవహారాలతో సహా పలు కీలక బాధ్యతలు చేపట్టి, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భారత రత్న, పద్మ విభూషణ్ పురస్కారాలు**

భారత ప్రజా జీవితానికి, దేశ ప్రగతికి అడ్వాణీ చేసిన అసాధారణ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం, దేశ అత్యున్నత పురస్కారాలతో ఆయన్ను సత్కరించింది. 2024వ సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను ప్రదానం చేసింది. అంతకుముందు, 2015లో ఆయనకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' వరించింది. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఒక సీనియర్? నాయకుడిగా, పార్టీ రాజకీయ చరిత్రలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు.

# సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగం (సీఆర్పీఎఫ్) జవాన్ల పదోన్నతుల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించేందుకు ఒక కీలక ప్రతిపాదనను సిద్ధం చేసింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం రద్దు చేసిన 'లాన్స్ నాయక్', 'నాయక్' ర్యాంకులను తిరిగి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, కానిస్టేబుల్ స్థాయి నుంచి పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మంది సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలను సేకరించేందుకు సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం తక్షణ చర్యలు చేపట్టింది. కేవలం రెండు రోజుల్లో వ్యవధిలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్లలో 'సైనిక్ సమ్మేళన్'లు నిర్వహించి, జవాన్ల ఫీడ్బ్యాక్ సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపు 3.25 లక్షల మంది సిబ్బంది కలిగిన సీఆర్పీఎఫ్లో ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఆర్పీఎఫ్లో ఒక కానిస్టేబుల్ తన మొదటి పదోన్నతిని (హెడ్ కానిస్టేబుల్గా) అందుకోవడానికి సగటున 22 నుంచి 25 ఏళ్ల సమయం పడుతోంది. ఈ సుదీర్ఘ నిరీక్షణ సిబ్బందిలో నైరాశ్యం నింపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల మధ్య లాన్స్ నాయక్, నాయక్ అనే రెండు అదనపు ర్యాంకులను సృష్టించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 1997లో ఈ ర్యాంకులను రద్దు చేసి, వాటిని కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. అయితే, భారత సైన్యంలో ఈ ర్యాంకులు ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. ఈ ఏడాది చివరి నాటికి



సైన్యంలో నాలుగేళ్ల సేవలు పూర్తిచేసుకుని మొదటి బ్యాచ్ అగ్నివీరులు పదవీ విరమణ చేయనున్నారు. వీరు కేంద్ర సాయుధ బలగాల్లో చేరేందుకు అర్హత కలిగి ఉంటారు. ఈ తరుణంలో సీఆర్పీఎఫ్లో పదోన్నతులు వేగంగా లభిస్తాయనే భరోసా కల్పించడం ద్వారా, నైపుణ్యం గల అగ్నివీరులను పెద్ద సంఖ్యలో ఆకర్షించవచ్చని బలగం భావిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత కాల పరిమితిలో పదోన్నతులు కల్పిస్తేనే ఈ సంస్కరణలకు నిజమైన ఫలితం ఉంటుందని పారామిలిటరీ మాజీ సిబ్బంది సంఘం నేత ఒకరు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, కొత్త ర్యాంకుల వల్ల బెటాలియన్ క్రమశిక్షణకు, ఆపరేషనల్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని ఓ సీనియర్ కమాండెంట్ పేర్కొన్నారు. మొత్తానికి, సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, అగ్నివీరుల చేరికకు మార్గం సుగమం చేసే లక్ష్యంతో సీఆర్పీఎఫ్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తోంది.

## యూపీ, ఉత్తరాఖండ్లో బీజేపీ వ్యూహం..



రానున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోనే పార్టీ ఎన్నికల బరిలోకి దిగాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వానికి, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వానికి మధ్య సమన్వయ లోపం, విభేదాలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్వాదీ పార్టీ గత కొంతకాలంగా విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం ద్వారా, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ప్రస్తుత నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని బలమైన సంకేతాలను పంపినట్లయింది. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను 300కు పైగా సీట్లు సాధించి బీజేపీ ప్రభంజనం సృష్టించగా, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత 2022 ఎన్నికల్లోనూ 255 స్థానాలతో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఇటీవలి 2024 లోక్సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ప్రదర్శన కొంత నిరాశపరిచింది. 2019లో 62 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ, ఈసారి కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పుపై చర్చలు జరిగినప్పటికీ, అధిష్ఠానం మాత్రం యోగి వైపే మొగ్గు చూపడం గమనార్హం. మరోవైపు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి పార్టీ అధిష్ఠానం నుంచి పూర్తిస్థాయి మద్దతు లభించింది. 2021 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆయన, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 47 స్థానాలతో పార్టీని విజయతీరాలకు చేర్చారు. వీటికి తోడు, 2024 లోక్సభ ఎన్నికల్లోనూ రాష్ట్రంలోని మొత్తం ఐదు స్థానాలను బీజేపీ వరుసగా మూడోసారి క్లీన్స్వీప్ చేసింది. ఈ వరుస విజయాలు ధామి నాయకత్వాన్ని పార్టీలో మరింత సుస్థిరం చేశాయి. తాజా నిర్ణయాలతో రెండు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నాటికి నాయకత్వంపై నెలకొన్న సందిగ్ధతకు బీజేపీ అధిష్ఠానం తెరదించింది. ముందుగానే నాయకత్వ ముఖచిత్రాలను ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్పష్టతనిస్తూ, ఎన్నికల ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

## ఆన్లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ౌమీూ) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "వీ+వీ91" అనే ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్ఫామ్ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్సుమ్ ఫిన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" (ఱూఱఱయి) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్ఫామ్ను సృష్టించి, దాని ద్వారా ఆన్లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

## బలూచిస్థాన్లో ఉద్రిక్తత:

## 20 మంది పోలీసుల కిడ్నాప్



పాకిస్థాన్లోని బలూచిస్థాన్ ప్రావిన్స్లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదులుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్లు ప్రయాణిస్తున్న వ్యాన్ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**తెరపైకి కస్టడీ మరణాల ఆరోపణలు**

ఈ దాడుల నేపథ్యంలో, బలూచిస్థాన్లో సుదీర్ఘ కాలంగా పాక్ భద్రతా దళాలపై వస్తున్న బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇటీవలే, పర్వేజ్ అనే పాఠశాల ఉపాధ్యాయుడి మృతదేహం పాస్నిలో లభ్యమైంది. అంతకు ఒకరోజు ముందు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే పాక్ భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకున్నాయని 'ది బలూచిస్థాన్ పోస్ట్' కథనం ప్రచురించింది. పర్వేజ్ అరెస్టు, మరణంపై పాక్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఇలాంటి ఘటనలు పెరిగాయని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగస్టులో, పంజ్గూర్కు చెందిన హాతిమ్ బలోచ్ అనే మరో ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించగా, కొన్ని వారాల తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా, గత ఏడాది అక్టోబర్లో పాక్ బలగాలు అదుపులోకి తీసుకున్న అయాజ్ బలోచ్ అనే ఉపాధ్యాయుడి మృతదేహం ఈ ఏడాది జనవరిలో లభించింది.

**నివేదికలో సంచలన విషయాలు**

'బలోచ్ యక్జెహతీ కమిటీ (బీవైసీ)' విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ వరకు బలూచిస్థాన్లో 507 బలవంతపు అదృశ్యాలు నమోదయ్యాయి. వీరిలో 135 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు ఉండటం గమనార్హం. వీరిలో 32 మంది కస్టడీలోనే మరణించారని ఆ సంస్థ ఆరోపించింది. తాజాగా కిడ్నాప్ ఘటన జరిగిన మస్తుంగ్ జిల్లాలోనే అక్టోబర్ 9న ఓ ఇంటిపై డ్రోన్ దాడి జరగగా ఇద్దరు పౌరులు గాయపడ్డారు. జనవాసాలపై పాక్ సైన్యం డ్రోన్లు, ఫైటర్ జెట్లతో దాడులు చేస్తూ పౌరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తోందని బీవైసీ ఆరోపించింది. ఒకవైపు వేర్పాటువాదుల దాడులు, మరోవైపు భద్రతా దళాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలతో బలూచిస్థాన్లో సామాన్య పౌరుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

# ఏలూరు జిల్లాలోని 542 గ్రామ పంచాయితీలు

**మూడు దశల్లో ఎన్నికలు**

**కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు అక్టోబర్, 17 (మి వార్తా ప్రతినిధి)** జిల్లాలోని 542 గ్రామ పంచాయతీలకు నవంబర్, 15వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు 3 దశలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. జిల్లాలోని 542 గ్రామ పంచాయతీలలలోని 5676 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 5801 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మొదటి దశలో ఎన్నికలు నిర్వహించనున్న బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, కామవరపుకోట, కొయ్యలగూడెం, కుక్కునూరు, పోలవరం, టి. నర్సాపురం, వేలేరుపాడు, చింతలపూడి, లింగపాలెం మండలాలకు చెందిన 175 గ్రామ పంచాయతీలలో 1876 వార్డ్ మెంబర్లకు సంబంధించి 1993 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటికి నామినేషన్లు నవంబర్, 15వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని, 17వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. 18వ తేదీన నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. తిరస్కరించిన నామినేషన్లపై 19వ తేదీన అప్పీలు చేసుకోవచ్చని, 20వ తేదీలోగా అప్పీళ్లను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 21వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంటుందని , అదే రోజు తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. నవంబర్,26వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు ఫలితాలు వెల్లడించడం జరుగుతుందన్నారు. అవసరమైన పక్షంలో 27వ తేదీన రీపోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఎన్నికలు నిర్వహించనున్న భీమడోలు, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, నిడమర్రు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన 194 గ్రామ పంచాయతీలలో 1972 వార్డ్ మెంబర్లకు సంబంధించి 2024 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటికి నామినేషన్లు నవంబర్, 18వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని, 20వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. 21వ తేదీన నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. తిరస్కరించిన నామినేషన్లపై 22వ తేదీన అప్పీలు చేసుకోవచ్చని, 23వ తేదీలోగా అప్పీళ్లను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 24వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంటుందని , అదే రోజు తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. నవంబర్,29వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు ఫలితాలు వెల్లడించడం జరుగుతుందన్నారు. అవసరమైన పక్షంలో 30వ తేదీన రీపోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడవ దశలో ఎన్నికలు నిర్వహించనున్న దెందులూరు, ఏలూరు, పెదపాడు, పెదవేగి, అగిరిపల్లి, చాట్రాయి,, ముసునూరు, నూజివీడు మండలాలకు చెందిన 173 గ్రామ పంచాయతీలలో 1828 వార్డ్ మెంబర్లకు సంబంధించి 1844 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటికి నామినేషన్లు నవంబర్, 21వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని, 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. 24వ తేదీన నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. తిరస్కరించిన నామినేషన్లపై 25వ తేదీన అప్పీలు చేసుకోవచ్చని, 26వ తేదీలోగా అప్పీళ్లను పరిష్కరించడం జరుగుతుందన్నారు. 27వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంటుందని , అదే రోజు తుది జాబితా విడుదల



చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్, 2వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు ఫలితాలు వెల్లడించడం జరుగుతుందన్నారు. అవసరమైన పక్షంలో డిసెంబర్, 3వ తేదీన రీపోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.
గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి అన్ని అంశాలలో శిక్షణ అందించడం జరుగుతున్నదన్నారు. నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు వీడియోలు చిత్రీకరించడం జరుగుతుందని, అంతేకాక సిసి కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో భద్రతకు అదనపు భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

# పెదఔటపల్లి దళితవాడలో రుద్రార్చన -- సింధూరార్చన

**విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా అధ్వర్యంలో**

**ఉంగుటూరు అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** దళితవాడల్లో ధార్మిక కార్యక్రమాలు -- సామాజిక సమరసతకు ప్రత్యేక వేదికఉంగుటూరు మండలం పెదఔటపల్లి గ్రామంలోని దళితవాడలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 17-10-2026, శనివారం రాత్రి విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 25 మంది మహిళలు పాల్గొని సామూహికంగా పూజలు చేశారు.దళితవాడల్లో ధార్మిక కార్యక్రమాల నిర్వహణ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లోని దళితవాడల్లో మహిళలను పెద్ద సంఖ్యలో ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, ధార్మిక భాగస్వామ్యం, సామాజిక ఐక్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. కులవివక్షలకు తావులేకుండా అందరూ ఒకే ధార్మిక వేదికపై కలసి పూజలు నిర్వహించడం, ఆలయ పూజారులను గౌరవించడం, పరస్పర ఆత్మీయతను పెంపొందించడం ద్వారా సామాజిక సమరసతను ఆచరణలో చూపిస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమాలు అందిస్తున్నాయి.కార్యక్రమం అనంతరం దళితవాడలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి శ్రీ దారావతు సైదులుకు విశ్వ హిందూ పరిషత్ తరఫున శ్రీ పీవీఎస్



నాయుడు నూతన వస్త్రాలను బహూకరించి గౌరవించారు. ఆలయ పూజారులను గౌరవించడం ద్వారా ధార్మిక సేవకు గుర్తింపు ఇవ్వడంతో పాటు సమాజంలోని ప్రతి వర్గానికీ సముచిత గౌరవం కల్పించాలనే భావనను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో శ్రీ పీవీఎస్ నాయుడు, శ్రీప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, ఆలయ పూజారి శ్రీ దారావతు సైదులు, శ్రీ రత్నాకరరావు, శ్రీ వాస్య తదితరులు పాల్గొన్నారు.విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ దేవభక్తి-- దేశభక్తితో పాటు సామాజిక సమరసతకు విశ్వ హిందూ పరిషత్ విశేష ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.

కులవివక్షలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ సమాన గౌరవంతో చూడటం, అన్ని వర్గాల ప్రజలు ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం, పరస్పర ఆత్మీయతతో ముందుకు సాగడం నిజమైన సామాజిక సమరసతకు నిదర్శనమని పేర్కొన్నారు. దళితవాడల్లో ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వందేమాతరం స్ఫూర్తితో మాతృభూమిపై ప్రేమను, దేశం పట్ల బాధ్యతను పెంపొందించుకుంటూ, ధర్మ పరిరక్షణతో పాటు సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. దేవభక్తి మనుషులను కలపాలి, దేశభక్తి సమాజాన్ని ఏకం చేయాలి, సామాజిక సమరసత ప్రతి ఒక్కరికీ గౌరవం మరియు ఆత్మీయతను అందించాలి అనే సందేశంతో ఇటువంటి కార్యక్రమాలను గ్రామగ్రామాన విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం
కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# ఎటపాక పరిధిలో పోలీస్ యాక్ట్ 30 అమలు

**ఎన్నికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు**

**అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎటపాక సీఐ వి. కృష్ణ**

**ఎటపాక, అక్టోబర్ 17 (మీ వార్త ప్రతినిధి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణార్థం పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు చేస్తున్నట్లు ఎటపాక సీఐ వి. కృష్ణ వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# పెడన మున్సిపాలిటీపై జనసేన జెండా ఎగరేద్దాం...

**శ్రీ పవన్ కళ్యాణ్ కి విజయాన్ని కానుకగా అందిద్దాం!**

**అంకేం లక్ష్మీ శ్రీనివాస్**

**జనసైనికుడు**

**అమరావతి అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** జనసేన పార్టీ నాయకులకు, వీర మహిళలకు, జనసైనికులకు, ప్రతి కార్యకర్తకు నా హృదయపూర్వక నమస్కారాలు.పెడన మున్సిపాలిటీని జనసేన పార్టీకి కేటాయించిన సందర్భంగా మన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.ఈ సందర్భంగా ఒక సాధారణ జనసైనికుడిగా, మీ సోదరుడిగా మీ అందరికీ నా మనస్ఫూర్తి విజ్ఞప్తి.మన లక్ష్యం ఒక్కటే... పెడన మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులను గెలిపించి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడం!మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు, 28 వార్డుల్లో పోటీ చేస్తున్న జనసేన, కూటమి అభ్యర్థుల విజయమే మనందరి లక్ష్యం కావాలి. ఈ విజయాన్ని మన ప్రియతమ నాయకుడు పవన్ కళ్యాణ్ గారికి ఒక అపురూపమైన కానుకగా అందిద్దాం.ప్రియమైన జనసైనికులారా, వీర మహిళలారా, నాయకులారా, కార్యకర్తలారా,ఇది మనమంతా కలిసికట్టుగా నిలబడాల్సిన సమయం. మన పార్టీపై ఉన్న అభిమానం, మన నాయకుడిపై ఉన్న నమ్మకం, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పాన్ని కార్యరూపంలో చూపించాల్సిన తరుణం.ఈ రోజు నుంచే ప్రతి జనసైనికుడు స్వచ్ఛందంగా ఒక్కో వార్డును తన బాధ్యతగా తీసుకుందాం.రాబోయే ఈ ఆరు రోజులు ఎంతో కీలకం. ప్రతి వార్డులోని ప్రజలను కలుద్దాం. మన అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేద్దాం. వారి సమస్యలను తెలుసుకుందాం. పార్టీ ఆశయాలను, కూటమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. ప్రతి అభ్యర్థి విజయానికి మన వంతు కృషి చేద్దాం.ఎవరూ మనల్ని ప్రత్యేకంగా పిలవాల్సిన అవసరం లేదు. ఎవరూ మనకు బాధ్యత అప్పగించే వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మన నాయకుడిపై అభిమానంతో, పార్టీపై నిబద్ధతతో, మనకు మనమే బాధ్యత తీసుకుని ముందుకు సాగుదాం.28 వార్డులు... మన జనసైనికుల సమష్టి కృషి... మన లక్ష్యం పెడన మున్సిపాలిటీ విజయం!మనలో ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా నిలబడితే, మనమంతా ఒక కుటుంబంలా పనిచేస్తే, కూటమి అభ్యర్థుల విజయానికి బలమైన పునాది వేయగలుగుతాం.కావున, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ఈ ఆరు రోజులు తమ విలువైన సమయాన్ని కేటాయించి, స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని, పెడన మున్సిపాలిటీలో మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మీ సోదరుడిగా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.మనమంతా ఒక్కటిగా ముందుకు సాగుదాం...



మన అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం...
పెడనలో జనసేన--కూటమి విజయానికి మన వంతు బాధ్యత నిర్వర్తిద్దాం!జై జనసేన!జై పవన్ కళ్యాణ్!మీ సోదరుడు,
అంకేం లక్ష్మీ శ్రీనివాస్
జనసైనికుడు

## సమర్థంగా తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులను ఎంపిక చేశామని చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణలో 50 శాతానికి పైగా మద్దతు ఉన్నవారికి ప్రాధాన్యమిచ్చామన్నారు. టీడీపీ పోటీ చేసే 11 మేయర్ స్థానాలను 11 సామాజిక వర్గాలకు కేటాయించామని చంద్రబాబు వివరించారు.
క్షేత్రస్థాయిలో కూటమి నేతలంతా మిత్రధర్మం పాటిస్తూ భాగస్వామ్య పార్టీల మనోభావాలను గౌరవించాలని చంద్రబాబు సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు కూటమిని మరింత బలోపేతం చేసుకోవడం ముఖ్యమని స్పష్టం చేశారు. సీట్లు దక్కని ఆశావహులకు నిర్ణయాన్ని వివరించి, ఒకటి రెండు చోట్ల తలెత్తిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థులైన నాయకత్వం ఎదిగేందుకు సహకరించాలన్నారు.
అలాగే స్థానిక ఎన్నికల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోందని చంద్రబాబు ఆరోపించారు. గొడ్డలి పార్టీ చర్యలు, కుట్రలను నిశితంగా గమనిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. అదేవిధంగా వాటిని సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. కూటమి నేతలంతా ఐక్యంగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయాన్ని బలంగా చాటాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**టీడీపీ రెండో జాబితా విడుదల**

మరోవైపు మహిళా సాధికారత, సామాజిక సమీకరణాలు, యువతకు ప్రాధాన్యం అంశాలే అజెండాగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల రెండో జాబితాను నేడు టీడీపీ ప్రకటించింది. మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబీదాకు అవకాశం కల్పిస్తూ మరో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ అభ్యర్థులను ఖరారు చేసింది. రెండో జాబితాలో 22 మందికి చోటు కల్పించగా 18 మంది మహిళలే ఉండటం విశేషం. బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు చెందిన 16 మందికి అవకాశం కల్పిస్తూ సామాజిక సమతూకానికి పెద్దపీట వేసింది. ఇంకా మూడు కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థులతో పాటు 28 మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ప్రకటించాల్సిన కార్పొరేషన్?లలో గుంటూరు, ఒంగోలు, మంగళగిరి-తాడేపల్లి ఉన్నాయి. మిగిలిన మున్సిపల్ స్థానాలపైనా పార్టీ నాయకత్వం కసరత్తు కొనసాగిస్తోంది.

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్రచర్యలు

-మొదటిపేజీ తరువాయి

తేల్చిచెప్పారు. " రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాజకీయపార్టీల నేతలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించి కలెక్టర్లకు సమాచారం ఇచ్చాం. వెంటనే పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చాం. హింసాత్మక ఘటనలను తీవ్రంగా పరిగణించాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్రచర్యలు ఉంటాయి. హింసాత్మక ఘటనలు జరిగితే అదనపు బలగాలు ఏర్పాటు చేస్తాం. నామినేషన్ సెంటర్లలో అదనపు భద్రత కల్పిస్తాం. ప్రతి నామినేషన్ సెంటర్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో కలిపి ముగ్గురికి మాత్రమే అనుమతి. నామినేషన్ల వేళ అధికారుల నిర్లక్ష్యం ఉంటే బదిలీ, సస్పెండ్ చేస్తాం. అధికారుల నిర్లక్ష్యం ఉంటే క్రమశిక్షణా చర్యలు ఉంటాయి."

**అప్రమత్తమైన పోలీసులు**

మరోవైపు నామినేషన్ల తొలిరోజు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలు దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికల కోడ్, 144 సంక్షన్ అమల్లో ఉన్నందున సమస్యాత్మక ప్రాంతాల్లో వైఎస్సార్సీపీ నేతలకు నోటీసులు ఇచ్చారు. పలువురు నేతలను గృహనిర్బంధం చేశారు. కడప జిల్లాలో వైఎస్సార్సీపీ నేతలు అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, అంజాద్‌బాషాకు నోటీసులు అందజేశారు. అల్లర్లు, గొడవలు సృష్టించవద్దని నేతలను పోలీసులు కోరారు. 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు చేయకూడదని నోటీసుల్లో పేర్కొన్నారు. మరో వైపు పల్నాడు జిల్లాలోనూ వైఎస్సార్సీపీ నేతలను గృహనిర్బంధం చేశారు. మాచర్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గృహనిర్బంధం చేశారు. నోటీసులు జారీ చేసిన పోలీసులు నామినేషన్ల దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని నరసరావుపేటలో హౌస్ అరెస్ట్ చేశారు. పెద్ద ఎత్తున భద్రతా బలాగలు : అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిన్న(శుక్రవారం) అల్లర్లు చెలరేగిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. మరోసారి అల్లర్లకు తావివ్వకుండా పెద్ద ఎత్తున భద్రతా బలాగలను మోహరించారు. పెద్ద సంఖ్యలో పోలీసులు పట్టణానికి చేరుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాయచోటిలో ర్యాలీలు, ఆందోళనలను పోలీసులు నిషేధించారు. అదనపు ఎస్పీ వెంకటాద్రి పట్టణంలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## డబుల్ ఇంజన్‌తోనే దేశాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి





డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాలుపంచుకున్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.

**ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం... చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ**

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ముందుగా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లిన మోహన్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం నివాసానికి వచ్చిన ఆయనకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. అనంతరం నేతలు కాసేపు ముచ్చటించారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌తో మోహన్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (చీూ=) పరిధిలో పులుల సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంపై మాట్లాడారు. అలాగే, జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా మధ్యప్రదేశ్ నుంచి గౌర్ (అడవి దున్నలు)ను చీూ=కు తరలించే ఒప్పందాన్ని వేగవంతం చేయాలని పవన్ కల్యాణ్ కోరారు. ఈ సందర్భంగా త్వరలోనే తాను మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని పవన్ తెలిపారు.
సమావేశం అనంతరం పవన్ కల్యాణ్.. మోహన్ యాదవ్‌ను ఉప్పాడ పట్టు శాలువాతో సత్కరించి, కొండపల్లి, శ్రీకాళహస్తి కళాకృతులతో పాటు అరకు కాఫీని బహూకరించారు. ప్రతిగా మోహన్ యాదవ్, శ్రీ ఓంకారేశ్వర స్వామి ప్రతిమను, జ్యోతిర్లింగ క్షేత్ర ప్రసాదాన్ని పవన్‌కు అందజేశారు.

# రొయ్యల మేత ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి

## ఫీడ్ కంపెనీల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలి -- ఆక్వా రైతులను ఆదుకోవాలి!

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

### వెనామీ ఫీడ్‌పై టన్నుకు రూ.9,350, టైగర్ ఫీడ్‌పై రూ.12,870 అదనపు భారం మోపడం దారుణం

**కాకినాడ, అక్టోబర్ 17:** రాష్ట్రంలో రొయ్యల మేత (ఫీడ్) కంపెనీలు మరోసారి ధరలు పెంచి ఆక్వా రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపడం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు తీవ్రంగా ఖండించారు. వెనామీ రొయ్యల ఫీడ్‌పై టన్నుకు ఎమ్మార్పీ ప్రకారం రూ.9,350, టైగర్ రొయ్యల ఫీడ్‌పై రూ.12,870 చొప్పున ధరలు పెంచడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తాజా పెంపుతో వెనామీ ఫీడ్ ధర టన్నుకు సుమారు రూ.1.23 లక్షలకు, టైగర్ ఫీడ్ ధర సుమారు రూ.1.39 లక్షలకు చేరిందని పేర్కొన్నారు.
ఈ ఏడాది ఫిబ్రవరిలో టన్నుకు రూ.4,000, జూన్‌లో రూ.12,000 చొప్పున ఫీడ్ ధరలను కంపెనీలు పెంచాయని, తాజాగా మరోసారి ధరలు పెంచడంతో ఎనిమిది నెలల వ్యవధిలోనే రైతులపై అదనపు భారం గణనీయంగా పెరిగిందని వారు తెలిపారు. 2024 ఏప్రిల్‌లో టన్ను వెనామీ ఫీడ్ ధర రూ.82,000, టైగర్ ఫీడ్ ధర రూ.92,000 ఉండగా, ప్రస్తుతం వెనామీ ఫీడ్ ధర రూ.1.23 లక్షలకు, టైగర్ ఫీడ్ ధర రూ.1.39 లక్షలకు చేరడం ఆక్వా రంగంలో పెరుగుతున్న సంక్షోభానికి నిదర్శనమని పేర్కొన్నారు.
ఫీడ్ ధరల పెరుగుదలతో రొయ్యల ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగాయని, వెనామీ రొయ్యల ఉత్పత్తి వ్యయం కిలోకు సుమారు రూ.300కు, టైగర్ రొయ్యల ఉత్పత్తి వ్యయం కిలోకు రూ.450కు చేరిందని తెలిపారు. ఒకవైపు పెట్టుబడులు పెరుగుతుండగా, మరోవైపు మార్కెట్‌లో రొయ్యలకు ఆశించిన ధరలు లభించకపోవడంతో ఆక్వా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
నెలరోజుల కాలంలో  కోనసీమజిల్లాలో ఒకరు,కృష్ణా జిల్లా మరోకరు ఆక్వా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆక్వారైతులను ఆదుకోకపోతే భవిష్యత్తులో ఆక్వా సాగు మరింత సంక్షోభంలో కూరుకు పోయే ప్రమాదం ఉంన్నారు.
ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం అన్యాయమని విమర్శించారు. ప్రతి 45 రోజులకు ఒకసారి ఫీడ్ ధరల పెంపును సమీక్షించే విధానం కంపెనీలకు మరింత స్వేచ్ఛ కల్పించినట్లయిందని అన్నారు. ధరల పెంపును నియంత్రించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం వల్లే కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.
ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పెంచిన ఫీడ్ ధరలను తగ్గించాలని, ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ధరలు



పెంచిన కంపెనీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫీడ్ ధరల నిర్ణయంలో ఆక్వా రైతుల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, ధరల పెంపుపై పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటం రాష్ట్ర ప్రభుత్వానికి  బాధ్యత ఉందన్నారు. ఫీడ్ కంపెనీల లాభాల కోసం రైతులపై భారాలు మోపే విధానాన్ని తక్షణమే నిలిపివేసి, పెరిగిన ఉత్పత్తి ఖర్చుల నుంచి రైతులకు ఉపశమనం కల్పించాలని మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రమాద బాధిత బాలుడికి బెరాకా మినిస్ట్రీస్ " ఆర్థిక సహాయం"



**మచిలీపట్నం అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నంలోని 43వ డివిజన్‌కు చెందిన ఈ. ప్రేమ్ కుమార్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని నాలుక, ముక్కు లోపలి భాగంలో గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సేవ్ హాస్పిటల్‌లో చేర్పించారు.బాలుడి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించారు. బాలుడికి అవసరమైన ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం రూ.24,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.బెరాకా మినిస్ట్రీస్ సెక్రటరీ చేతుల మీదుగా ఈ చెక్కును బాలుడికి అందించారు.ఆపదలో ఉన్న బాలుడికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన బెరాకా మినిస్ట్రీస్ సేవలను పలువురు అభినందించారు

# పంచుమర్తి అనూరాధ ను కలిసిన మాగంటిబాబు,శ్రీమతి పద్మవల్లి దంపతులు



**ఏలూరు;అక్టోబరు 17;** ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్టీ అద్యక్షులు,ఏలూరు ఏంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య చంటి,రాష్ట్ర ఆప్ కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు మరియు పలువురు కూటమి నాయకుల సమక్షంలో జిల్లా ఇన్ చార్జి పంచుమర్తి అనూరాధ ను మాజీ మంత్రి మాగంటి బాబు,శ్రీమతి పద్మవల్లి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లాలోని అన్నివర్గాలలో మాగంటి కుటుంబానికీ ఉన్న ఆదరణ ను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిషత్ ఛైర్మన్ అభ్యర్ధిత్వానికి మద్దత్తు కోరూతూ దరఖాస్తు అందచేశారు.మాగంటి బాబు దంపతుల వెంట పెద్ద సంఖ్య లో కూటమి నాయకులు పాల్గొన్నారు-పులి శ్రీరాములు

# విజయవాడ కూటమి మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధా కృష్ణ బాబు నియామకం పట్ల హర్షం

## బుల్లెట్ ధర్మారావు.. రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు..





**మచిలీపట్నం అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)**
మచిలీపట్నంలో రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర కార్యాలయము నందు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో కీర్తిశేషులు శ్రీ వంగవీటి మోహన రంగా గారి వారసుడు మాజీ శాసనసభ్యుడు శ్రీ వంగవీటి రాధాకృష్ణ గారు జనసేన పార్టీలో చేరినందుకు స్వాగతిస్తూ రాధా బాబుకి విజయవాడ మేయర్ అభ్యర్థిగా నియమించినందుకు ముందుగా శ్రీ వంగవీటి మోహన రంగా గారి చిత్రపటానికి,జనసేన అధినేత డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి,. ప్రధానమంత్రి మోడీ కి,. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గ కి..పాలాభిషేకం చేసి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపి అనంతరం మీడియాతో బుల్లెట్ ధర్మారావు మరియు మహిళ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ వంగవీటి మోహనరంగా  ఒక కులానికో,మతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన అందరి వాడని. బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలబడిన ఏకైక ప్రజానాయకుడు రంగా గారని ఆయన కుమారుడైన శ్రీ వంగవీటి రాధాకృష్ణ బాబు ని విజయవాడ మేయర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ రేపు ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు రంగా గారి ఇంటి వద్ద నుండి భారీ ర్యాలీ తో  నామినేషన్ దాఖలు చేయుచున్న సందర్భంగా రంగా  అభిమానులు,పవన్ కళ్యాణ్  అభిమానులు, కూటమి నాయకులు,వీర మహిళలు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు.. ఈ కార్యక్రమంలో.
పద్మనాభుని శేఖర్, విన్నకోట సుబ్బారావు, మత్తి వెంకటేశ్వరరావు, మట్టా దత్తుడు, బడుగు ఉమాదేవి, ముంగండ బాల కుమారి, గోపిశెట్టి దుర్గ, రాయపరెడ్డి నాగమణి, ఎడ్ల అప్పాయమ్మ, మీసాల లక్ష్మి, ఉమ్మారెడ్డి నాగమణి, మోగంటి బాలాజీ,
నిడదవోలుశ్రీనివాసరావు,నూకల రమేష్ బాబు, చలమలశెట్టి మల్లేశ్వరరావు, దాసరి శంకర్రావు, బెనర్జీ, శ్రీనివాస్,తదితరులు పాల్గొనినారు..

# మున్సిపల్ ఛైర్మన్ కూటమి అభ్యర్థిగా రొంగలా అనూష



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 18 (మీ వార్త ప్రతినిధి ):** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో కీలక ప్రకటన వెలువడింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా టీడీపీ నుంచి కూటమి తరపున రొంగలా అనూషను అధిష్టానం ప్రకటించింది. నేడు ఆమె నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

# రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడంలో యువత ముందుకు రావాలి--- దళిత చైతన్య వేదిక



**రాజోలు అక్టోబర్ 17(మీ వార్త విలేఖరి రవి)**
రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడంలో దళిత యువత ముందుకు రావాలని దళిత చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు  చింతలపల్లి గ్రామం విజ్ఞాన్ నగర్లో దళిత చైతన్య వేదిక నాయకులు ఇంటింటా అంబేడ్కర్ కార్యక్రమాన్ని బత్తుల సరస్వతీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సంఘ నాయకులు నల్లి నాగబాబు, గెడ్డం సత్యనారాయణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక నాయకులు ఇంటింటికి తిరుగుతూ అంబేడ్కర్ జీవిత విశేషాల బుక్ లెట్లను పంపిణీ చేస్తూ ప్రతీ ఇంటి గుమ్మానికి అంబేడ్కర్ ముఖచిత్రంతోనున్న స్టిక్కర్లను అతికిస్తూ అంబేడ్కర్ ఆశయాలను వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ కలలుకన్న నిమ్నజాతులకు రాజ్యాధికారమే లక్ష్యంగా యువత మరింత చైతన్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, వేదిక మండల అద్యక్షులు మందపాటి మధు, బత్తుల రాజేష్ ,గోగి మోహన్, బత్తుల రాజశేఖర్, తోటే ప్రతాప్, దేవ రాజేంద్రప్రసాద్,తరపట్ల సుధాకర్, బత్తుల ప్రదీప్, గెడ్డం రాజేష్, తోటే సుబ్బన్న, బుడితి శ్రీను, గంటే శ్రీనివాస్, నల్లి చిన్న , మందపాటి నవీన్, మట్టా నాగరాజు, నల్లి శ్రీను, కొంబత్తుల  అమృతరావు, కొంబత్తుల కృపానందం, గెడ్డం జోషి,కొండ్రు నాగేష్, యడ్ల నాగరాజు, కత్తిమండ సాదుక్, పల్లి శ్రీనివాస్, బత్తుల సాహుజీ మహరాజ్,ఇంజేటి శ్రీనివాస్, చిలకపాటి దనీప్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డు నుంచి వైసీపీకి షాక్ –

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న గేల్లా ప్రసాద్



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 17 ( మీ వార్త ప్రతినిధి )** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ 22వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు గేల్లా ప్రసాద్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, ఎమ్మెల్సీ, ఏలూరు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ అనురాధ, పరిశీలకులు రావి వెంకటేశ్వరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ చేతుల మీదుగా 22వ వార్డుకు చెందిన గేల్లా ప్రసాద్ పసుపు కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా గేల్లా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చానని తెలిపాడు. 22వ వార్డులో కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీదేవి  శరన్నవరాత్రి మహోత్సవంలో సరస్వతి దేవి అలంకరణలో భాగంగా

## వీర్నాల ఫౌండేషన్ వారు విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ

**గూడూరు అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గం గూడూరు గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఈరోజు సరస్వతి దేవి అలంకరణ సందర్భంగా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి మన వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ వీర్నాల బాలాజీ  గూడూరు లోని గాంధీ బొమ్మ సెంటర్ ,మహాలక్ష్మి తల్లి గుడి వద్ద విద్యార్థిని విద్యార్థులకు 500 మందికి పుస్తకాలు ,పెన్నులు పంపిణీ చేసిన వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ వీర్నాల బాలాజీ ఈ కార్యక్రమంలో వీర్నాల నాంచారయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా వైసిపి మున్సిపల్ అభ్యర్థిగా;బదిరెడ్డి రెడ్డి ఆశాలత గోవింద్ నామినేషన్.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం ; అక్టోబర్ 17(మీ వార్త విలేకరి)** ఏలేశ్వరం మున్సిపాలిటీలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థినిగా బదిరెడ్డి ఆశాలత గోవింద్ అంగరంగ వైభవంగా ఏలేశ్వరం మున్సిపల్ ఆఫీసులో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

జనసేన లోకి చేరిన 50 మంది ఎల్ఎన్ వి పురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపి నాయకులు

పేచ్చేటి కృష్ణ తోపాటు 50 మంది పార్టీ కండువాను కప్పిన ఎమ్మెల్యే అంజిబాబు, జిల్లా అధ్యక్షులు చినబాబు



**భీమవరం ; అక్టోబర్ 17 మీ వార్త జిల్లా ప్రతినిధి.**
జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం ఎల్ఎన్ వి పురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపి చెందిన పేచ్చేటి కృష్ణ తోపాటు 50 మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే అంజిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు వారికి జనసేన పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు.
ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. పార్టీ బలోపేతం చేయడంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కండిపోయిన రాంబాబు, బలం నాగేశ్వరరావు, బొక్క రాంబాబు, పేచ్చిటి రాంబాబు, మల్లాటి గోవిందు, అనంత బాల, కోళ్ల సాయి, వెంద్ర పవన్, పేచ్చేటి నాగరాజు, వీరవల్లి లక్ష్మణ్ తదితరులు పార్టీలోకి చేరారు.

## వాసవి మాత శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో 59వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి మాత విశేష అలంకారంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. గజలక్ష్మి రూపంలో, ఏనుగులతో అభిషేకం చేస్తున్నట్లుగా కొలువైన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఐశ్వర్యం, సౌభాగ్యం కోసం మహాలక్ష్మి స్వరూపిణిగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చారు.ఆలయంలో కుంకుమ పూజలు, లక్ష కుంకుమార్చన, ప్రత్యేక హోమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

## కూటమి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేస్తా జనసేన పార్టీ నాయకురాలు ప్రముఖ న్యాయవాది, పిప్పళ్ళ సుప్రజ




**నరసాపురం అక్టోబర్ 17 మీ వార్త జిల్లా ప్రతినిధి.**రాబోయే మున్సిపల్ ఎన్నికల కూటమి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేస్తానని నర్సాపురం పట్టణానికి చెందిన నియోజవర్గ జనసేన పార్టీ నాయకురాలు , ప్రముఖ న్యాయవాది, సోషల్ సేవకురాలు, పిప్పళ్ళ సుప్రజ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం బిజెపి బలపర్చిన చైర్మన్, కౌన్సిలర్లులను గెలుపు కోసం జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని అన్నారు తమ తమ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులకు ప్రచారానికి తోడుగా ఉండి ప్రచారం నిర్వహిస్తామన్నారు అభ్యర్థుల వార్డులో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తామన్నారు అలాగే పట్టణంలో 36 వార్డులో కోటమి బలపర్చిన చైర్మన్ ను కౌన్సిలర్లను నరసాపురం మున్సిపాలిటీ విజయకేతం ఎగరవేస్తామని అలాగే కూటమి లో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు

## రాష్ట్ర ప్రజలకు వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ వీర్నాల బాలాజీ దసరా శుభాకాంక్షలు



**అమరావతి, అక్టోబరు 17(మీ వార్త ప్రతినిధి)** దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆదివారం నుంచి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ వీర్నాల బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు.

**రాష్ట్ర ప్రజలకు వీర్నాల ఫౌండర్ బాలాజీ దసరా శుభాకాంక్షలు**
దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆదివారం నుంచి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వీర్నాల ఫౌండేషన్ వారు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఫౌండేషన్ వారు కూడా రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ద

## శ్రీ శ్రీ జగదాంబ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు..



**జీలుగుమిల్లి .( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయం వద్ద దసరా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవి శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా , శనివారం శ్రీ జగదాంబ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు .ఈ సందర్భంగా, ఆలయం వద్ద నవదుర్గ రూప బాలిక అర్చన కుమారి పూజ కార్యక్రమం కోలా రాము పోసి కుమారి దంపతులు చే నిర్వహించారు, అర్చకులు చిరంజీవి శర్మ, పురిగళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ అమ్మవారికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గ మాతలగా బాలికలు ప్రత్యేక అలంకారాలతో భక్తులకు కనువిందు చేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, సొసైటీ మాజీ కార్యదర్శి పసుపులేటి కృష్ణమోహన్, బిజెపి నాయకులు రేపాక గోపాలం, సమరసతా సేవ ఫౌండేషన్ ధర్మ విస్తారక్ బొంతు రామకృష్ణ, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థినిగా ఏడిద లోవలక్ష్మి.

ప్రత్తిపాడు నియోజకవర్గం.




**ఏలేశ్వరం,అక్టోబర్ 17(మీ వార్త విలేకరి)**ఏలేశ్వరం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిని గా ఏడిద లోవలక్ష్మి సత్యనారాయణని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు స్థానిక షిరిడి నగర్ లో మీడియా సమావేశం నిర్వహించి చైర్ పర్సన్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ మాజీమంత్రి పల్లం రాజు,మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం మున్సిపాలిటీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశామన్నారు.దీనిలో భాగంగా చైర్ పర్సన్ ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఆదివారం నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు స్థానిక షిరిడినగర్ పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ వెయ్యడానికి బయలుదేరడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొయ్యేటి సూర్య ప్రకాశరావు,రామకుర్తి సూర్యనారాయణ,గుణాపు శ్రీను, దొంతంశెట్టి చంద్రశేఖర్,ఆలేటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సి.రాయవరంలో మహా అన్నదాన కార్యక్రమం.

పత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం, అక్టోబర్ 17 ( మీ వార్తా విలేకరి)**:మండలంలో సి.రాయవరం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజైన దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం వంటి విశేష పూజలు చేశారు.దుర్గాష్టమి సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దల సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 1500 మందికి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షామియానాలు, తాగునీటి వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోతుల రాజరాజేశ్వరి, పోతుల రామ్ లక్ష్మణ్, పోతుల భవాని, పోతుల ప్రసాద్, పోతుల సాయి వెంకట్ రాజ్,ఎల్ లోవరాజు,బి శివ,దారా వినయ్, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ కనక దుర్గ ఆలయం వద్ద నృత్య ప్రదర్శన



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,**అక్టోబర్,17 అమలా పురం గాంధీనగర్ లో కొలువు తీరియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు వైభవం గా జరుగు తున్నాయి.నవరాత్రుల్లో సరస్వతి మాత అవతారం సందర్భంగా 300 మంది బాల బాలికలకు పుస్తకాలు మరియు పూజా సామాన్లు సమకూర్చారు. సాయంత్రం వై కళ్యాణి మాధవి ఆధ్వర్యంలో కూచిపూడి ప్రదర్శన నిర్వహించారు. కర్రి రామస్వామి (దత్తుడు )– రత్నకుమారి దంపతులు సహకారంఅందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు.

## వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా విత్తనాల దుర్గ భవాని ఇంద్రశేఖర్ ఎంపిక



**అంబాజీపేట, అక్టోబర్ 17** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం శనివారం నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా విత్తనాల దుర్గ భవాని ఇంద్రశేఖర్‌ను ఎంపిక చేశారు. మండల స్థాయిలో శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా ఆమె పేరును ఖరారు చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి గా శ్రీ ఎల్లమ్మ తల్లి భక్తులకు దర్శనం..



**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి లో కొలువై ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద దసరా సందర్భంగా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు . శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కె మూర్తి రాజు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజు ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవాని మాలదారులచే ప్రతిరోజు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవానీల ఇరుముడి కార్యక్రమం అనంతరం గ్రామంలో అమ్మవారి ఊరేగింపు మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## అప్పనపల్లి అన్నదానాకి 5116 విరాళం



**మామిడికుదురు అక్టోబర్ 17(మీ వార్త** విలేఖరి) పెదపట్నం గ్రామానికి చెందిన వడ్డీ శిరీష ప్రహర్ష దంపతులు కూతురు తల నీలాలు సమర్పించిన సందర్భంగా అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానానికి అన్నదాన నిమిత్తం రూపాయలు 5116 రూపాయలు కానుక ఇవ్వడం జరిగింది.

## అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన నల్లా శ్రీధర్



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,** అక్టోబర్, 17అమలాపురం మున్సిపాలిటీ ఎన్డీఏ కూటమి చైర్మన్ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున నామినేట్ అయిన నల్లా శ్రీధర్ గారు , తన చిన్నాన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి గారిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, మాజీ కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు,నల్లా శ్రీదేవి,దున్నాల వాసు ,నల్లా చిట్టి గంగాబత్తుల వెంకన్న తదితరులు ఉన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే జనసేన పార్టీ తరపున జడ్పిటిసిగా నేను పోటీకి సిద్ధం

ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంలో సీట్లు ఇవ్వటం గొప్ప కాదు

జనరల్ స్థానాల్లో ఎస్సీ సామాజిక వర్గం నుండి పోటీలో ఉంచి

ఎస్సీల మీద ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి నల్లి నాగరాజు




**మొగల్తూరు అక్టోబర్ 17 మీ వార్త జిల్లా ప్రతినిధి.** గత ఎన్నికల్లో జనసేన తరఫున ఎంపీటీసీగా పోటీ.. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి.ప్రజా సమస్యలపై పోరాటం, సేవా కార్యక్రమాలతో కొనసాగుతున్న ప్రజా ప్రస్థానం జనరల్ కేటగిరీకి కేటాయించిన జెడ్పీటీసీ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు నల్లి నాగరాజు పోటీకి సిద్ధమవుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ, నిరంతరం ప్రజా సమస్యలపై తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రజల్లో ఉన్నారు.నల్లి నాగరాజు గత కొంతకాలంగా కులమతాలకు అతీతంగా వివిధ ప్రజా సమస్యలపై స్పందిస్తూ బాధితుల తరపున అధికారులను ప్రశ్నిస్తూ స్థానికంగా అన్యాయం, ప్రజా సమస్యలు ఎదురైన సందర్భాల్లో వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేయడం ద్వారా ప్రజా సమస్యలపై తనదైన ముద్ర వేసుకున్నారు.

**కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు**

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ఆహారం కోసం ఎవరు ఇబ్బంది పడినా తాను ఆహారం అందిస్త అని సోషల్ మీడియా వేదికగా ఎలుగెత్తి చెప్పి అనేక మందికి ఆహారం అందించారు.

హోటళ్లు లేక తినడానికి ఫుడ్ దొరకని టైమ్ లో అనేక మందికి ఫుడ్ ప్యాకెట్లను పంపిణీ చేయడంతో పాటు కాయగూరలు నిత్యావసరాలు కూడా అందించి ప్రజాసేవలో తన నిబద్ధతను చాటుకన్నారు.

అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి సేవే లక్ష్యంగా కష్టకాలంలో రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా గుర్తింపు పొందాయి.

**పౌర హక్కుల పరిరక్షణలో భాగస్వామ్యం.**

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధిగా నాగరాజు ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, పౌర సమస్యలకు సంబంధించిన అంశాలపై పనిచేశారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, హక్కుల విషయంలో సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేశారు.

**మాల మహానాడు నాయకుడిగా ఉద్యమాలు.**

మాల మహానాడు నాయకుడిగా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులకు సంబంధించిన పలు ఉద్యమాల్లో నాగరాజు పాల్గొన్నారు. కులపరమైన సమస్యలతో పాటు సామాజిక న్యాయం, ప్రజా హక్కులకు సంబంధించిన విస్తృత అంశాలపై కూడా ఉద్యమాలు నిర్వహించినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

**జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై పోరాటం**

జర్నలిస్టుగా కూడా నల్లి నాగరాజు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల దృష్టికి వెళ్లాల్సిన సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకువస్తున్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

**గత ఓటమి తర్వాతా కొనసాగిన ప్రజా ప్రస్థానం**

గత స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసిన నాగరాజు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం కూడా ప్రజా కార్యక్రమాలకు దూరం కాకుండా సామాజిక, పౌర హక్కుల, ప్రజా సమస్యల అంశాలపై తన కార్యకలాపాలను కొనసాగించారు. "గత ఎన్నికల్లో ఎదురైన ఫలితం తన ప్రజా ప్రయాణానికి ముగింపు కాదని, ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఉండటమే తన లక్ష్యమని" నల్లి నాగరాజు పేర్కొన్నారు.ప్రస్తుతం జనరల్ జెడ్పీటీసీ స్థానంలో పోటీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో గతంలో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు, జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై చేసిన కృషి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు పోటీకి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వానికి ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో నల్లి నాగరాజు జెడ్పీటీసీ అభ్యర్థిత్వం స్థానిక రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# భీమవరం మున్సిపల్ చైర్మన్ స్థానానికి అవకాశం కల్పించండి

ఎమ్మెల్యే అంజిబాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన మెంటే దేవి

**భీమవరం అక్టోబర్ 17 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భీమవరం, రానున్న స్థానిక ఎన్నికల్లో భీమవరం మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నామని తమకు అవకాశం కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు దివంగత మెంటే పద్మనాభం కోడలు మెంటే వీరవెంకట రామ బ్రహ్మరాంబ దేవి కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం కుటుంబ సభ్యులతో అభిమానులతో వారి నివాసం నుంచి ర్యాలీగా చేరుకుని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ను మర్యాద పూర్వకంగా కలిసి వారి మద్దతును కోరారు. ఈ సందర్భంగా మెంటే దేవి మాట్లాడుతూ ప్రజాసేవే నా ఆశయమని, ప్రజా సంక్షేమమే నా లక్ష్యమని భీమవరం అభివృద్దే నా సంకల్పమన్నారు. భీమవరం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తన సమయాన్ని శక్తిని సేవలను అంకితం చేస్తానని, ప్రజల ఆదరణతో కూటమి నాయకత్వ మార్గ దర్శకత్వంలో ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యతనిచ్చి పని చేస్తానని అన్నారు. కూటమి నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి భీమవరం ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని, ఒక సోదరిగా ఒక కుమార్తెగా భావించి తనకు మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఖరారైన నేపథ్యంలో ప్రజలు కార్యకర్తలు తమ కుటుంబంపై చూపిన అభిమానంతోనే తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నామని అన్నారు. భీమవరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.



# గంజాయి కేసులో పాత నేరస్థుడిని అరెస్టు చేసి విశాఖ సెంట్రల్ జైలుకు తరలించిన పోలీసులు

**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 17 :** జిల్లాలో వరుసగా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం (పిట్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ 1988) చట్టం కింద పోలీసులు డిటెన్షన్ ఉత్తర్వులు అమలు చేసి శనివారం విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి... నర్సీపట్నం, పీనారిపాలెం ప్రాంతానికి చెందిన నోట్ల చిన రామకృష్ణ (24) ఎసి టెక్నీషియనుగా పనిచేస్తూనే జిల్లాలో పలు ప్రాంతాలకు గంజాయి రవాణా చేస్తునాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గంజాయిని సేకరించి, అనకాపల్లి మరియు పొరుగు జిల్లాలకు అక్రమ రవాణా చేస్తూ విద్యార్థులు, యువతకు విక్రయిస్తునాడు. ఇతడిపై పాయకరావుపేట, కోటనందూరు, కొయ్యూరు పోలీస్ స్టేషన్లలో పలు గంజాయి కేసులు నమోదయ్యాన్నాయి. మొత్తం 1,100 కేజీలకు పైగా గంజాయి అక్రమ రవాణా కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉంటూ బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీనిపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (రెవెన్యూ/ఎక్సైజ్ శాఖ) జి.ఓ.ఆర్టీ నం. 1006 ద్వారా నిందితుడిపై (పిఐటి ఎన్.డి.పి.ఎస్ చట్టం) కింద డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాత నేరస్థుడు చిన రామకృష్ణను శనివారం సిఐ వినోద్ బాబు, జిల్లా ఎన్.డి.పి.ఎస్ సెల్ సిఐ పిల్లా రమేష్, ఎస్ఐ జుత్తు పురుషోత్తంల ఆధ్వర్యంలో పోలీసు బృందం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిందితుడిని పాయకరావుపేటలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పటిష్ట భద్రత



నడుమ విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించి అధికారులకు అప్పగించారు.

# దసరా నవరాత్రుల్లో లక్ష్మీదేవిగా అమ్మవారి దివ్యదర్శనం...

**కుక్కునూరు, అక్టోబర్ 17 (మి వార్తా ప్రతినిధి)** :దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కివ్వక గ్రామంలోని స్థానిక ఆలయంలో అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సిరిసంపదలను ప్రసాదించే తల్లిగా కొలువుదీరిన అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక అభిషేకాలు, ఆకర్షణీయమైన అలంకరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

వైభవంగా సామూహిక కుంకుమ పూజలులి

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీదేవి కుంకుమ పూజల్లో మహిళలు, భవానీ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి అమ్మవారిని కొలిచారు. కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం కివ్వక గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆసక్తిగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో కిటకిటలాడింది. భవానీ భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పూజలు ముగిసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు పులిహోర పంపిణీ చేశారు. భక్తుల భాగస్వామ్యంతో కుంకుమ పూజలు వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు వాడపల్లి సాయి, గురుస్వామి బట్టు వీరబాబు, భవానీలు రాయికృష్ణార్జునరావు, ఇనుముల గోపరాజు, పగిళ్ల రాంబాబు, ఎం. వెంకన్నబాబు, రమేష్ గుప్తా, డాక్టర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు, భవానీ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.



## బీటెక్ క్యాట్-బీ, స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**మచిలీపట్నం అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని వై.జె.ఆర్. డి.ఎం.ఎస్. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి బీటెక్ మొదటి సంవత్సరం క్యాట్-బీ (నాన్-ఎన్ఆర్ఐ), స్పాట్ అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాల అడ్మిషన్ల విభాగంలో నేరుగా లేదా ఏపీఎస్‌సీహెచ్ఈ వెబ్‌సైట్ ష్ట్రజూం://ఖ్మిజూ.ఖజూఎటంం.అఅ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా ఈ నెల 18వ తేదీన అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు:
సివిల్ ఇంజినీరింగ్ -- 13
కంప్యూటర్ సైన్స్ (ఏఐ అండ్ డేటా సైన్స్) -- 32
కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ -- 44
కంప్యూటర్ సైన్స్ (ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్) -- 18
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ -- 29
ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ -- 15
మెకానికల్ ఇంజినీరింగ్ -- 8

అన్ని అడ్మిషన్లు ఏపీఎస్‌సీహెచ్ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 7013085569, 9885616838.
--- ప్రిన్సిపాల్, వై.జె.ఆర్. డి.ఎం.ఎస్. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మచిలీపట్నం సంప్రదించవలెను.

## పెంటపాడు మండలం ఎంపీపీ అభ్యర్థినిగా పుల్లా బాబీ రామలక్ష్మి



**పెంటపాడు అక్టోబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పెంటపాడు మండలం కూటమి అభ్యర్థినిగా జనసేన పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబీ సతీమణి రామలక్ష్మి పేరు ఖరారు చేసినట్లు విశ్వసించిన సమాచారం. పుల్లా బాబి జనసేన పార్టీ ఆవిర్భావం నాటి నుండి పార్టీని వెన్నంటే ఉన్నారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి బొలిశెట్టి శ్రీనివాస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైనప్పటికీ బాబి వెనుకంజ వేయకుండా పార్టీని అంటిపెట్టుకునే ఉంటూ వచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకుంటూ పార్టీలో నిలబడ్డారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యువతకు ప్రాధాన్యం ఇస్తానని చెప్పినట్లే నేడు మండలంలో ఉన్నతమైన ఎంపీపీ పదవిని పుల్లా బాబి సతీమణి కేటాయించడం దానికి నిదర్శనం అని జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెదేపా నుండి రాజోలు జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న కడలి నారాయణమూర్తి



**రాజోలు, అక్టోబర్ 17 ( మీ వార్త ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 9 కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ మిలటరీ ఉద్యోగి, పొదలాడ గ్రామ మాజీ సర్పంచ్ కడలి సత్యనారాయణ కుమారుడు కడలి నారాయణమూర్తి రాజోలు మండలం నుండి తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ మేరకు వివరాలలోకి వెళ్ళితే తెలుగుదేశం పార్టీకి ఎంతోకాలంగా సుదీర్ఘ సేవలు అందిస్తున్న పొదలాడ గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడైన కడలి నారాయణమూర్తి దేశ సేవ నిమిత్తం ఆర్మీలో పనిచేసి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ పార్టీలో చురుకైన పాత్రను పోషిస్తున్నారు. తన తండ్రీ సత్యనారాయణ సర్పంచ్ గా పనిచేసిన కాలంలో తండ్రికి చేదుడు వాదోడుగా ఉంటూ ఇటు గ్రామాభివృద్ధికి,అటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసిన యువకుడిగా నారాయణమూర్తికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమౌతు నేటి రాజకీయ యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడనడం అతిశయోక్తి కాదేమో..? రాజోలు జెడ్పిటిసి బీసీ రిజర్వు కావడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన కడలి నారాయణమూర్తి తెదేపా జెడ్పిటిసి టికెట్ ఆసిస్తూ నియోజకవర్గ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్యకు విజ్ఞాపన లేఖను సమర్పించినట్లు తాజా సమాచారం. తెలుగుదేశం పార్టీ నుండి యువకులను ప్రోత్సహించాలి అనే నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగానే తాను కూడా ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలనుకుంటున్నట్లు కడలి నారాయమూర్తి తెలియచేసారు. కడలి నారాయణమూర్తి ఆర్మీ నుండి రిటైర్మెంట్ అయ్యిన వెంటనే తెదేపా బూత్ కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టి ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పార్టీ తెదేపా

## అమలాపురం మున్సిపల్ కూటమి చైర్మన్ బరిలో నల్లా శ్రీధర్

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి: ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 17**అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున నల్లా శ్రీధర్ ఎంపికైన నేపథ్యంలో కూటమి నాయకులు మున్సిపల్ ఎన్నికలపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పి. గన్నవరం ఎమ్మెల్యే, జనసేన పార్టీ అమలాపురం పార్లమెంట్ సమన్వయకర్త గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, పార్లమెంట్ పరిశీలకులు, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ తదితరులు నల్లా శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సత్కరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో కూటమి అభ్యర్థులను మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బండారు శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు తదితర కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చౌరంపూడిలో రుద్రార్చన -- సింధూరార్చన



**మొవ్వ, అక్టోబర్ 17(మీ వార్త ప్రతినిధి)** మహిళల భాగస్వామ్యం -- ధర్మచైతన్యం, వందేమాతరం, దేశభక్తి, సామాజిక సమరసతకు ప్రాధాన్యం,కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం చౌరంపూడి గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమంలో సుమారు 75 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సమాజంలో ఐక్యత, సామాజిక సమరసతను బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నాగబాబు, శ్రీ పి. నరసింహారావు, శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీ వెంకట సురేష్, శ్రీ వెంకటరమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పి.వి.ఎస్. నాయుడు తమ సందేశంలో, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ధార్మిక విలువల పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ధర్మచైతన్యాన్ని పెంపొందించడంతో పాటు కుల, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసి సామాజిక సమరసతను బలోపేతం చేస్తాయని తెలిపారు. దేవభక్తితో పాటు దేశభక్తి ప్రతి ఒక్కరిలో పెంపొందాలని, మాతృభూమి పట్ల గౌరవం, దేశం పట్ల బాధ్యత, సమాజ సేవ పట్ల నిబద్ధత ప్రతి పౌరుడి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. వందేమాతరం అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, భారతమాత పట్ల గౌరవం, త్యాగభావం, జాతీయ ఐక్యత, దేశ సమగ్రత పట్ల నిబద్ధతను ప్రతిబింబించే స్ఫూర్తిదాయకమైన భావన అని వారు వివరించారు. ప్రతి గ్రామంలో వందేమాతరం స్ఫూర్తిని, దేశభక్తి భావాలను పెంపొందిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజల మధ్య పరస్పర గౌరవం, సోదరభావం, సామాజిక సమరసతను బలోపేతం చేయాలని సూచించారు. దేవభక్తి -- దేశభక్తి -- సామాజిక సమరసత అనే ఆశయాలతో సమాజాన్ని ఏకం చేసే కార్యక్రమాలను విశ్వ హిందూ పరిషత్ కొనసాగిస్తుందని పేర్కొన్నారు.జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం
కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీల నేతలతో ఆర్వో సమావేశం





**పెంటపాడు, అక్టోబర్ 17 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.మణికుమార్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ ఎం.వెంకటేశు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి తహశీల్దార్ వై.రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల్లో సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ శాఖకు చెందిన డీఎస్పీ అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ముందు గ్రామాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదని తెలిపారు. నియమావళిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ముగ్గురు కన్నా ఎక్కువ సంతానం ఉంటే పోటీకి అనర్హులనే నిబంధన ఉండేదని, ప్రస్తుతం ఆ నిబంధన లేదని స్పష్టం చేశారు. 21 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావచ్చని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌ను తాడేపల్లిగూడెంలోని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుల్లా నరసింహారావు (బాబి), టిడిపి పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు, సీపీఎం తరపున సిరపరపు రంగారావు, సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, తాడేపల్లిగూడెం రూరల్ సీఐ శ్రీనివాసరావు, పెంటపాడు ఎస్ఐ బి.కిరణ్ కుమార్, బోడపాడు, జట్లపాలెం, ఆకుతీగపాడు, పడమర విప్పర్రు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బుజ్జమ్మ,చంటిబాబు,జె నాగేశ్వరరావు, వి.గంగాధరరావు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## నగర పంచాయతీలో కూటమి అభ్యర్థుల నామినేషన్ల జోరు





**ముమ్మిడివరం, అక్టోబర్ 17 ( మీ వార్త విలేఖరి ):**నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. 15వ వార్డు నుంచి రెడ్డి సుబ్బారావు, 20వ వార్డు నుంచి బొక్కా రుక్మిణి, 21వ వార్డు నుంచి నిమ్మకాయల విస్సు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ సుంకర పావని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ నామినేషన్ల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర పంచాయతీలో కూటమి జెండా ఎగరవేయడం ఖాయమని, ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి**

**హుజురాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ స్థలాల్లో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఆడే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆటలు ముగిసిన అనంతరం పూల బతుకమ్మలను నిమజ్జనం చేసే నీటి ప్రదేశాన్ని కూడా శుభ్రపరచాలని సూచించారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలకు సౌకర్యంగా ఉండేలా అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సుహాసిని వెంట పట్టణ సీఐ కరుణాకర్, టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, కౌన్సిలర్లు సునీత బాబు, గోస్కుల రాజ్ కుమార్, ఖలీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్,పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమం

**నిజామాబాద్ :** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం (ఆఊఇచి) ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ బస్టాండులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో లోగోతో పాటు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన హ్యాండిల్స్‌ను బస్సుల్లో ఫిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ వెంకటరమణ గారు , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు , అర్బన్ సీడీపీఓ శ్రీమతి విజయలక్ష్మి గారు , డిపో ం౯ శ్రీమతి వసుంధర గారు , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న గార్ల చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో నూతన ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభం కావాలి

**బెల్లంపల్లి ఏరియా అభివృద్ధి చెందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమం..**

**ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ రమేష్**

**తాండూర్;** దుర్గా నవరాత్రుల సందర్భంగా బెల్లంపల్లి ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియాలో నూతనంగా ఏర్పాటు కానున్న ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభమై, ఏరియా మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, ఏఐటీయూసీ శాఖ కార్యదర్శి ఎస్. తిరుపతి, ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి బూర శ్రీనివాస్, పనులశాల కార్యదర్శి కందుల తిరుపతి, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి కే. భీమేష్, నాయకులు సత్యనారాయణ, పోశం, రాజేష్, ఏఐటీయూసీ నాయకులు కోడెం అశోక్, ఏఐటీయూసీ శాఖ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి పాల్గొన్నారు.అలాగే పనులశాల అధికారి జ్ఞానేశ్వర్, నరేష్, ఏరియా ఇంజనీర్ వీరన్న, కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఎం. నరేందర్, నిర్వాహకులు శంకర్, ఏరియా సర్వే అధికారి వినోద్ కుమార్‌తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా నాయకులు, అధికారులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. దుర్గా నవరాత్రుల వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధికారులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూ వివాదంతో రైతు ఆత్మహత్యాయత్నం

**రెండున్నర గుంటల భూమి విషయంలో వేధింపులంటూ బాధితుడి భార్య ఆరోపణ**

**హుజురాబాద్** భూ వివాదం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలపల్లి గ్రామానికి చెందిన శనవేని పోషయ్యకు అదే గ్రామానికి చెందిన గద్దల నాగరాజుతో రెండున్నర గుంటల భూమి విషయంలో వివాదం ఉన్నట్లు తెలుస్తోంది.తమకు చెందిన భూమిని అప్పగించాలని పలుమార్లు కోరినప్పటికీ, తన వద్ద అన్ని భూ పత్రాలు ఉన్నాయని చెబుతూ నాగరాజు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పోషయ్య భార్య రాజమ్మ ఆరోపించారు. భూమి విషయమై ప్రశ్నించిన ప్రతిసారీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ వేధించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలతో తీవ్ర మనోవేదనకు గురైన పోషయ్య ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.తమకు న్యాయంగా దక్కాల్సిన భూమిని తిరిగి ఇప్పించాలని, తన భర్తను వేధించిన వారిపై విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య రాజమ్మ పోలీసులను, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. భూ వివాదంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# వాళ్లు క్లిక్ అయ్యారు..
# మరి ఏ జూడ్ ఏం చేస్తాడో?

తెలుగులో బోలెడంత మంది యూట్యూబర్లు ఉన్నారు. రోజువారీ దైనందిన విషయాల గురించి ప్రతిరోజూ వీడియోలు చేస్తూ 'ఏ జూడ్' అనే ఛానెల్‌తో అజయ్ అనే యూట్యూబర్ గుర్తింపు తెచ్చుకున్నాడు. గత రెండు వారాలుగా ఎలాంటి వీడియోలు గానీ పోస్టులు గానీ పెట్టని ఇతడు.. సడన్‌గా హీరో అయిపోయాడు. శనివారమే ఇతడి మూవీ లాంచ్ అయింది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. రాము కొప్పుల దర్శకత్వంలో నెక్సస్ శ్రీధర్, దీపక్ ముస్త్యాల నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నాడు. యూట్యూబ్ కమ్యునిటీ నుంచి వచ్చి హీరో అయినవాళ్లలో ఏ జూడ్ మొదటివాడేం కాదు. లిటిల్ హార్ట్ ఫేమ్ మౌళి, సుహాస్, సుమంత్ ప్రభాస్ తదితరులు.. యూట్యూబ్ నుంచి ఇండస్ట్రీలోకి వచ్చి నిలదొక్కుకున్నవాళ్లే. మరి వీళ్లలా అజయ్ అలియాస్ ఏ జూడ్ సక్సెస్ అవుతాడా లేదా అనేది చూడాలి?

# 'ఐ హేట్ మ్యారేజ్' టీజర్ విడుదల..
# జెన్ జీ ఆలోచనలతో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్!



నేటి తరంలో ప్రేమ, పెళ్లి, కెరీర్ మరియు స్వతంత్ర జీవనంపై యువత ఆలోచనలను ప్రతిబింబిస్తూ తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'ఐ హేట్ మ్యారేజ్' సుగి విజయ్, జుప్సీ భద్ర జంటగా నటిస్తున్న ఈ చిత్రంతో పరమేశ్ రేణుకుంట్ల దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'అప్పుడే పెళ్లా' లిరికల్ వీడియో సాంగ్‌కు సోషల్ మీడియాలో భారీ స్పందన లభించడమే కాకుండా ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర యూనిట్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసింది. టీజర్ విడుదల సందర్భంగా దర్శకుడు పరమేశ్ రేణుకుంట్ల మాట్లాడుతూ.. "ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి జెన్ జెడ్ తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నమే ఈ చిత్రం. జీవితంలో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఇందులో ఉంటుంది. ప్రతి యువత ఈ సినిమాలోని పాత్రలతో కనెక్ట్ అవుతారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఇదొక చక్కటి అనుభూతిని ఇస్తుంది" అని తెలిపారు. ఈ చిత్రంలో హారిక రాజేందర్, సాహితి కృష్ణ కీలక పాత్రల్లో నటిస్తుండగా, పృథ్వీరాజ్, రవివర్మ అడ్డూరి, ప్రభావతి, ఆశ్రిత వేముగంటి, లోహిత్ కుమార్, బేబి తమోఘ్న, రాధ రాయసం, లక్ష్మి, జాకీర్, విజయ్ కుమార్, దాసరి పద్మ రేఖ, శ్రీదేవి ఆర్రోజు, మెయిల్ రమేష్, అరుణ్ కుమార్ రెడ్డి, ఇందు, అఖండ సుధాకర్ రెడ్డి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని విజయ్ సి. కుమార్ అందించగా, సంగీతం మరియు పాటలను వరికుప్పల యాదగిరి సమకూర్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను ప్రవీణ్ ఇమ్మడి అందించగా, ఎడిటింగ్ బాధ్యతలను ఆవుల వెంకటేష్ నిర్వహించారు. ఆర్ట్ డైరెక్టర్‌గా మోహన్ జల్లా వ్యవహరించగా, అడిషనల్ డైలాగ్స్‌ను శ్రీనివాస్ తేజ అందించారు. అల్లు చాణక్య, రాజ్ కృష్ణ కొరియోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి దయానంద్ మాదం, కార్తిక్ వెంపటి నిర్మాతలుగా వ్యవహరించగా, సంతోష్ రేణికుంట్ల, కాశీగారి కోదండ రామ శర్మ సహ నిర్మాతలుగా ఉన్నారు. రచన, మాటలు, స్క్రీన్‌ప్లే సమకూర్చడంతో పాటు పరమేశ్ రేణుకుంట్ల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

# పల్లెటూరి నుంచి అంతరిక్షం వరకు..
# దుల్కర్ సల్మాన్
# 'ఆకాశంలో ఒక తార' టీజర్ రిలీజ్!




యువ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్/డ్రామా చిత్రం 'ఆకాశంలో ఒక తార' పవన్ సాధినేని దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. చదువంటే ఇష్టమున్న ఒక అమ్మాయి పల్లెటూరి నేల నుంచి మొదలై ఏకంగా అంతరిక్షం వరకు సాగే ఒక అద్భుతమైన భావోద్వేగ ప్రయాణంగా ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన సాత్విక నటిస్తుండగా, శృతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. విభిన్నమైన కథాంశంతో, అద్భుతమైన విజువల్స్ తో రూపొందుతున్న ఈ టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.

# షూటింగ్ పూర్తి చేసుకున్న
# పూరి- విజయ్ సేతుపతి
# 'స్లమ్‌డాగ్ - 33 టెంపుల్ రోడ్!



క్రేజీ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్' ఈ సినిమా షూటింగ్ తాజాగా కంప్లీట్ అయింది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ మొత్తం పూర్తయినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ప్రేక్షకులను భావోద్వేగాల సుడిగండంలోకి తీసుకెళ్లేలా ఈ సినిమా ఉండబోతోందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. పూరి కనెక్ట్స్ పతాకంపై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టబు, జరీనా వహాబ్, సంయుక్త మీనన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రమేష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. విజయ్ సేతుపతి -- పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై సినిమా వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# కీర్తి సురేశ్ బర్త్‌డే స్పెషల్..
# 'అక్క' యాక్షన్ ప్యాక్డ్ టీజర్ విడుదల!

టాలెంటెడ్ హీరోయిన్ కీర్తి సురేశ్ పుట్టినరోజు సందర్భంగా వరుస అప్‌డేట్లు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే వెంకీ సినిమా నుంచి క్రేజీ అప్‌డేట్ రాగా, తాజాగా ఆమె నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'అక్క' టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా వస్తున్న ఈ సినిమా టీజర్ పూర్తిగా యాక్షన్ ప్యాక్డ్‌గా, ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రస్తుతం సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో కీర్తి సురేశ్‌తో పాటు మరో టాలెంటెడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. ఇద్దరు పవర్‌ఫుల్ నటీమణుల కలయికలో వస్తున్న ఈ థ్రిల్లర్ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త లుక్‌లో, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో కీర్తి సురేశ్ కనిపించనున్న ఈ టీజర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. ఈ చిత్రం అక్టోబర్ 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది.